# ఉల్లి కి ఉర్లగడ్డ కు తేడా తెలియని జగన్

- **యూరియా గురించి జగన్ తప్పుడు ప్రచారం**
- **ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో వచ్చి చర్చించాలి జగన్ పై మంత్రి సవిత ఫైర్**

సోమందేపల్లి : ఎల్లో సింగం

రాష్ట్రాన్ని అదోగతి పాలు పట్టించి నేడు శ్రీరంగ నీతులు చెబుతున్నాడు జగన్ అంటు మండి పడ్డారు మంత్రి మంత్రి సవిత .శ్రీ సత్యసాయిజిల్లా సోమందేపల్లి తేదేపా కార్యాలయంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం పై కూటమి నాయకులతో కలిసి సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా పెనుకోండ నియోజకవర్గ పరిశీలకులు ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు,నరసింగరావు,రాష్ట్ర మార్క్ ఫెడ్ ఛైర్మెన్ బంగార్రాజు తో కలిసి నాయకులకు దిశా నిర్దేశం చేసారు,అనంతరం మంత్రి సవిత మాట్లాడుతు తన తండ్రి శవం ప్రక్కన కూర్చోని సంతకాలు పెట్టించుకున్న ఘనత రంగులరెడ్డి జగన్ ది అని,నాడు బాబాయ్ గొడ్డలి పోటు ని గుండెపోటుగ చెప్పిన ఘనత ఈ జగన్ ది అన్నారు,నేడు రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా,డిఏపి పుష్కలంగా అందిస్తుంటే దానిని యూరియా లేదు అంటు అసత్య ప్రచారాలు చేస్తున్నారు,రైతులను అయోమయానికి గురి చేసి ప్రజలను మోసం చేస్తే వైసిపి శ్రేణులను వదిలే సమస్యే లేదన్నారు,జగన్ కు నిజంగా ప్రజల గురించి మాట్లాడాలనిపిస్తే ఈ నెల 18 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హజరు కావాలని,రాష్ట్రం లేదా కనీసం నీ పులివెందుల గురించి మాట్లాడటానికైనా దమ్ముంటే అసెంబ్లీకి రావాలని,నీకు సుదీర్ఘంగా మాట్లాడేందుకు మైకు ఇస్తామని,నీలాగ మేము మీ తల్లి గురించి,మీ భార్య గురించి అనుచితంగా మాట్లాడం అన్నారు,ఉల్లికి ,ఉర్లగడ్డకు తేడా తెలీయని నీవు కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చేస్తున్న అభివృద్ధిని,పెన్షన్ దారులకు అందిస్తున్న 4000 వేల పెన్షన్ ను ప్రపంచం అంతా చూస్తోందని,భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు చంద్రబాబునాయుడు గారు అమలు చేస్తు అందరి నోటా ఔరా అనిపించు కుంటున్నారని,ఈ నెల 10 న అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు 164 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని,ఈ సభ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు 164 మంది ఎమ్మెల్యేలు వస్తున్నారని,ఈ సభ విజయవంతం చేసి వైసిపికి బుద్ధి



చెప్పి,రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం పై మరింత నమ్మకం కలిగేలా చేద్దామని చంద్రబాబు చేపడుతున్న చర్యలను సభలో విపులంగా వెల్లడించనున్నట్లు తెలిపారు. పెనుకొండ నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు సభకు తరలివెళ్లేలా ప్రతీ ఒక్కరు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు, సభ విజయానికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు.

# మహానాడుకు మించి సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ఉండబోతోంది

- **అధికారంలోకి వచ్చిన 14 నెలలు 90% హామీలు నెరవేర్చాం**
- **టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి**
- **సూపర్ హిట్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు**
- **చెప్పిన మాట ప్రకారం పథకాలు అమలు చేస్తున్నాం.. పల్లా శ్రీనివాసరావు**
- **అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణంగా ఉంది... ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం ఎల్లో సింగం

కడపలో జరిగిన మహానాడుకు మించి అనంతపురంలో సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ ఉంటుందని...టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు తెలిపారు. ఈనెల 10న నగరంలోని జిఎంఆర్ గ్రౌండ్స్ లో జరుగునున్న సభకు సంబంధించిన ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్ రాజు, బండారు శ్రావణి, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, ఇతర ముఖ్య టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. సభ నిర్వహణకు సంబంధించి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొన్ని సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన కలిసికట్టుగా ఎన్నికల ముందు ప్రచారం చేశామని..ప్రజలకు నిర్దిష్టమైన హామీలు ఇచ్చామన్నారు. ఆ హామీలన్నీ ఇప్పుడు ఆ హామీల్లో కీలకమైనవన్నీ నెరవేర్చామన్నారు. సహజంగా ఎన్నికల ముందు హామీలు అమలు చేసి తాము అన్ని చేసినట్టుగా చెప్పుకుంటారని.. కానీ అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపే 100శాతం హామీలు నెరవేర్చడం అన్నది గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు. మరీ ముఖ్యంగా తల్లికి వందనం, ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పై ప్రతి మహిళ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అందుకే ఈ భారీ బహిరంగ సభ ద్వారా ప్రజలకు తామిచ్చిన హామీలు ఏ విధంగా అమలు చేశామన్నది చెప్పబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పాటు మొత్తం ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కూటమి పార్టీల నాయకులందరూ హాజరవుతారన్నారు. కడపలో మహానాడు తరహాలోని ఈ సభ కూడా విజయవంతం అవుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందని స్పష్టం చేశారు. సుమారుగా మూడున్నర లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని.. అందుకు తగిన విధంగా ఇక్కడ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. మొత్తం 164 మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ





కార్యక్రమంలో పాల్గొంటారని..మూడు పార్టీల నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలుపై ప్రతి ఇంటా సంతోషం కనిపిస్తోందని..ప్రజలు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సంసిద్ధతతో ఉన్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.





ఏలూరు జిల్లా ఏలూరు నియోజకవర్గం ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు లో 5-9-2025 వ తారీఖున దానగూడేం కి చెందిన పెయ్యేద్దు అజయ్ పై కత్తి తో దాడి జరిగిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు తక్షణమే స్పందించి పోలీసుల అధికారులతో చట్టపరంగా నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు అండగా ఉండాలని ఆదేశించారు.బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ లో పరామర్శించారు.పరామర్శించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,ఓగిరాల శ్రీకాంత్,దళిత నాయకులు వాసిపల్లి రమేష్,గడిదేశి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతుల కు అవగాహన....

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బ్రహ్మ కుమారీస్ బొబ్బిలి సేవా కేంద్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ గో సేవా సమితి స్టేట్ హెడ్ రామోజీ రైతులతో మా ట్లాడుతూ మన భారత దేశం లో దేశి గోవు యొక్క ప్రాధాన్య త ప్రకృతి వ్యవసాయం యొ క్క మహత్యాన్ని తెలియజేశా రు. బ్రహ్మ కుమారీస్ బొబ్బిలి ఇన్ ఛార్జ్ బీకే రాజేశ్వరి మాట్లా డుతూ సేంద్రియ మరియు యోగిక వ్యవసాయం అనగా ధ్యాన ప్రయోగ ప్రక్రియ ద్వారా పంటలో మన భారత దేశం లో దేశి గోవు యొక్క ప్రాధాన్య త ప్రకృతి వ్యవసాయం యొ క్క మహత్యాన్ని తెలియజేశా రు. బ్రహ్మ కుమారీస్ బొబ్బిలి ఇన్ ఛార్జ్ బీకే రాజేశ్వరి మాట్లా డుతూ సేంద్రియ మరియు యోగిక వ్యవసాయం అనగా ధ్యాన ప్రయోగ ప్రక్రియ ద్వారా పంటలో ఎలాంటి అద్భుత ఫలితాలు పొందగలరు అని తెలియజేశారు.ఈ ప్రకృతి వ్యవసాయంలో రాజయోగం యొక్క ముఖ్య పాత్ర గురించి తెలియజేసి ప్రకృతి పతి పర మాత్మను తోడుగా నీడగా ఉం చుకొని శారీరిక మానసిక ఆరో గ్యాన్ని ఎలా కాపాడుకోవాలో మెడిటేషన్ ద్వారా అనుభూతి చేయించారు.

# వైసిపి చేస్తున్న దుష్ప్రచారానికి ముగింపు పలుకుదాం

- ●సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం
- ●మంత్రి గొట్టిపాటి, పరిటాల శ్రీరామ్, ఆనందరావు పిలుపు
- ●చేసిన మంచిని కూడా వైసిపి చెడుగా ప్రచారం చేస్తోంది.. శ్రీరామ్
- ●మనం ఏం చేశామన్నది ఈ ప్రాంతం నుంచి రాష్ట్రానికి చెబుదాం.. మంత్రి గొట్టిపాటి
- ●చంద్రబాబు సమర్ధత వల్లనేపథకాలు అమలవుతున్నాయి.. ఆనందరావు





**ధర్మవరం ఎల్లో సింగం**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయంలో వైసీపీ చేస్తున్న దుప్రచారానికి సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారానే సమాధానం చెబుదామని ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి... ధర్మవరం టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డితో పాటు ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కు వెళ్లిందని.. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఓవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఎవరు ఊహించని విధంగా 14 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేశారన్నారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన పథకాలు అమలు చేసి మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఎక్కడ గుంతల రోడ్లు లేకుండా చేశారన్నారు. కానీ ఇలాంటి మంచిని కూడా వైసిపి నాయకులు చెడుగా ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని మనం సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సూపర్ హిట్ సభను విజయవంతం చేయడం ద్వారా ఒక మెసేజ్ ఇచ్చినట్టు అవుతుందన్నారు. అలాగే అక్కడ మనం పథకాలు ఏ విధంగా అమలు చేస్తున్నామో నాయకులు చెప్పే మాటలను ప్రతి ఒక్కరికి వెళ్లి వివరించే ప్రయత్నం చేయాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు మూడు రోజులు పాటు కష్టపడాలని సూచించారు. మరోవైపు మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ సందర్భంగా వెంకటాపురం వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీరామ్ నాయకత్వంలో ఇక్కడ పార్టీ ఎంత బలంగా ఉందో అర్థమవుతోందన్నారు. ఇక్కడ ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామస్థాయిలోకి వెళ్లి జన సమీకరణ చేయాలని సూచించారు. మనం చేసిన మంచి గురించి ప్రజలకు చెప్పే అవకాశం ఇప్పుడు మనకు లభించిందన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అందరూ సంతోషంగా ఉన్నారని ఈ నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేసేందుకు కూడా ప్రజలు ముందుకొస్తున్నారన్నారు. కార్యకర్తలు, నాయకులు వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఏ విధంగా అధ్వానంగా మారిందో అందరికీ తెలుసునన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా చెప్పిన మాట ప్రకారం అన్ని పథకాలు అమలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయడం లేదని.. చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేపే విధంగా సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరొకసారి వైసీపీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా వారు చేసే దుష్ప్రచారాలకు తెరదించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఇందు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ముందుకు రావాలన్నారు. అనంతపురం జిల్లాలో 14 స్థానాలకు 14 గెలిచారని అందుకే ఈ జిల్లా నుంచి రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు...

# శిల్పారామంలో ఘనంగా గురుపూజోత్సవం







**తిరుపతి, ఎల్లో సింగం**

తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య ,జేసీ శుభం బన్సల్ , రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మెన్ శ్రీమతి సుగుణమ్మ, రాష్ట్ర యాదవసంఘం చైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్. సి.మునికృష్ణ, రాష్ట్ర హస్తకళ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రతి ఒక్కరిని సత్కరించి ఘన స్వాగతం పలికిన, ఎమ్మెల్యే పులివర్తి నాని, ఉపాధ్యాయ సంఘాలు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి ఒక్కరి బాల్యం ఉపాధ్యాయుని విద్యా విలువలతో కూడిన జీవితం ప్రారంభం అవుతుందని ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ప్రతి ఒక్కరూ గురువుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలి. నియోజకవర్గంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం నా అదృష్టం అని తెలిపారు. అన్ని దానాలలో కన్నా విద్యా దానం చాలా గొప్పదని, చిరస్థాయిగా నిలిచేది కూడా విద్యేనని తెలిపారు. ముఖ్యమంత్రి పాలన ఉపాధ్యాయుల పట్ల ఎంతో గౌరవ మర్యాదలు కలిగి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో టిడిపి పాలనలో మెగా డీఎస్సీ ద్వారా 1లక్షా80 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వ పాలనలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, జె.సి. శుభం బన్సల్ లు మాట్లాడుతూ గురు బ్రహ్మ... గురు విష్ణు... గురుదేవో మహేశ్వర... గురు సాక్షాత్ పరబ్రహ్మ... తస్మై శ్రీ గురువే నమః శ్లోకాన్ని నిజం చేస్తూ ఉపాధ్యాయులను గౌరవించడం సంతోషంగా ఉందని అన్నారు. గురువుల పట్ల వినయ, విధేయతలతో మెలిగిన వారు ఎందరో ఉన్నత శిఖరాలను అధిరోహించారని అన్నారు. తల్లి తండ్రి తరువాత గురువుకు అంతటి ఉన్నత స్థానం సమాజం కల్పించిందని అంటే వారి గొప్పతనం ఎంతో అందరూ తెలుసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ స్థాయిలో సుమారు పదహైదు వందలకు పైగా ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులను దుశాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## చంద్ర గ్రహణం ఎవరికి హాని చేయదు..

- జన విజ్ఞాన వేదిక ( సైన్స్ ప్రచార సంస్థ
- ఇది ఒక ఖగోళ ప్రక్రియ

సాధారణంగానే పనులు చేసుకోవచ్చు




**విజయనగరం,ఎల్లో సింగం**

చంద్రగ్రహణం ఖగోళంలో జరిగే ఒక అద్భుతమైన ప్రక్రియని,ఈ గ్రహణాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించి ఆనందాన్ని పొందవచ్చని జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.చంద్రగ్రహణం వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని,ఈ గ్రహణం ఎవ్వరికి హాని చేయదని తెలిపారు. గ్రహణం సమయంలో కూడా తమ పనులను ఎప్పటిలాగే సాధారణంగానే నిర్వహించుకోవచ్చని ప్రజలకు తెలియజేసేందుకు జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కంటోన్మెంట్ గురజాడ పాఠశాలలో అల్పాహారాన్ని తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ భూమి,సూర్యుడు,చంద్రుడు ఒకే సరళ రేఖపై వచ్చినప్పుడు భూమి నీడ చంద్రుడుపై పూర్తిగా పడటం వలన సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుందని,భూమిపై పడిన సూర్యకిరణాలు తిరిగి చంద్రుడిపై రిఫ్లెక్ట్ అవ్వడం వల్ల రెడ్ మూన్ గా మారుతుందని తెలిపారు.ఈ ప్రక్రియ ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని,అయితే గతానికి భిన్నంగా ఈసారి 82 నిమిషాలపాటు ఈ గ్రహణం ఏర్పడిందని, ఇంత సుదీర్ఘ చంద్ర గ్రహణం కొన్ని సంవత్సరాలకు ఒకసారి మాత్రమే ఏర్పడుతుందని స్పష్టం చేశారు.అదేవిధంగా చంద్రగ్రహణం చుట్టూ అనేక మూఢనమ్మకాలు ప్రచారంలో ఉన్నాయని,వాటిని ఎవరు నమ్మవద్దని సూచించారు.గర్భిణీలతో పాటు సామాన్య ప్రజలు కూడా ప్రతిరోజు మాదిరిగానే గ్రహణం సమయంలో యధావిధిగా తమ పనులు చేసుకోవచ్చని తెలిపారు.ఈ గ్రహణం వల్ల కొన్ని రాశుల వారికి తీవ్రమైన నష్టం జరుగుతుందని కొంతమంది అసత్య ప్రచారం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,గ్రహణాలు వస్తుంటాయి పోతుంటాయి, వీటివల్ల ఎవరికి ఏ విధమైన నష్టం జరగదని పేర్కొన్నారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎరుకొండ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజి,గంట్రేటి శ్రీనివాసరావు, షిణగం

# రుషికొండ రాజభవనం వెనుక రహస్యాలు బయటపడాలి!

- **రూ.453 కోట్ల ప్రజాధనం దెబ్బకు పెచ్చులు ఊడుతున్నాయా?**
- **బొత్స జవాబు చెప్పాలి - ప్యాలెస్ కోసం ఎవరి కోసం?**
- **లాభాలు ఇచ్చిన హెూటల్స్ కూల్చి... లూటీకి విలాస భవనాలు!**
- **వైసీపీ కాంక్రీట్ స్కామ్లు ప్రజలకు బాగా తెలుసు!**
- **ఒక్క 11 సీట్లు మాత్రమే... ఇంకా బుద్ధి రాలేదా?**
- **ఎమ్మెల్యే కళావెంకటరావు**

ఎచ్చెర్ల ఎల్లో సింగం
లావేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు మాట్లాడుతూ. .గత ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలయతాండవం ఆడిన జగన్ రెడ్డి అండ్ కో మీరంతా ప్రజలకి ఒక జవాబు చెప్పాలన్నారు. దేనికోసం విశాఖ రుషికొండపై ప్యాలెస్ కట్టారు? రాష్ట్రంలోనే బాగా టూరిజనాకి హబ్ గా ఉండే అన్ని బిల్డింగ్లను నేలమట్టం చేసి,హెూటల్ కోసమా?రూ.453 కోట్లతో మీ దన దాహానికి కట్టారా? దీనికి ముందు సమాధానం చెప్పాక అవాకులు చెవాకులు మాట్లాడితే బాగుంటుందని ఎద్దేవాచేశారు.బొత్స సత్యనారాయణ గారు మీరే చెప్పాలి సమాధానం మీకు నోటికొచ్చినట్లుగా మాట్లాడటమే తప్పా మరొక్కటి లేదా,రాదా మీకు మీ పార్టీ నాయకులకి ప్రజలు 11 సీట్లుకే పరిమితం చేసి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేసిన సరే బుద్ధి రాదా? అని అన్నారు.మోగిడిని కొట్టి మోసాలు వేస్తారన్నట్టుగా మీరు మీ వైసీపీ నాయకుల ప్రవర్తిస్తున్న తీరు అలా ఉందని విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి అండ్ కో రాష్ట్రంలో మీరు చేసిన పాపాలను,మీ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ప్రభుత్వానిపై బురద జల్లే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రజానీకం ఎప్పుడో చెక్ పెట్టేసారన్నారు.ప్రజలు ఎవరు కూడా మిమ్మల్ని మీ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళ్తుందని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిలో నిలిపేందుకు సీఎం శ్రీ చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు, యువనేత విద్యా శాఖ మంత్రి శ్రీనారా లోకేష్ గారు నిరంతరంగా కృషి చేస్తున్నారన్నారు.



ముందు మీరు రుషికొండ ని బోడు గుండు ఎందుకు చేశారో,రూ.453 కోట్లతో బిల్డింగ్ ఎందుకు కట్టారో, ఎవరికోసం కట్టారో, ప్రజలకు ఎందుకు ఉపయోగ పడుతుందో, లాభాల వస్తున్న హెూటల్ ని ఎందుకు కుల గొట్టారోఈ ప్రశ్నల న్నింటికి ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. జగన్ రెడ్డి రుషికొండపై కట్టిన విలాసవంతమైన ప్యాలెస్ లో ఈ మధ్య సీలింగ్ పెచ్చులు ఉడిపోయాయి..బొత్స సత్యనారాయణ అంటాడు పెచ్చులు ఊడితే కాంట్రాక్టర్ ని ఎందుకు అరెస్ట్ చేయలేదని..ముందు ఎవడైతే ఆ వర్క్ కాంట్రాక్టర్ కి ఇచ్చాడో వాడిని లోపల వేయాలని ఎమ్మెల్యే కళావెంకటరావు గారు ప్రశ్నించారు.కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని లూటీ చేసి మీ కాంట్రాక్టర్ ని పెద్దోడిని చేయడానిక? రాష్ట్రంలో లాభాల వచ్చే టూరిజానికి సంబంధించిన బిల్డింగ్ లను పడగొట్టేసి, టూరిజం కార్పొరేషన్ ని నిర్వీర్యం చేసారు.ఎందుకు ఇంత విధ్వంసం చేశారో సమాధానం చెప్పాలి, రుషికొండపై అ బిల్డింగ్ కట్టింది దేనికోసమో,ఆ కాంట్రాక్టర్ ఎవడో ప్రజల ముందు నిలబెట్టాలని వైసీపీ నాయకులకు జగన్మోహన్ రెడ్డికి,బొత్స సత్యనారాయణకి సూటిగా ప్రశ్నిస్తున్నానని ఎమ్మెల్యే కళావెంకటరావు గారు అన్నారు.

# రాయలసీమను రత్నాలసీమగా మార్చడమే ఎన్టీఆర్ సంకల్పం

## చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాయలసీమ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం : దేవినేని ఉమా

రాయదుర్గం: ఎల్లో సింగం
అనంతపురం జిల్లా, గుమ్మగట్ట మండలంలోని భైరవాని తిప్ప ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, రైతు కమిషన్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా రాయలసీమ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కట్టుబడి ఉందని నాయకులు పునరుద్ఘాటించారు.





**ఎన్టీఆర్ సంకల్పం – చంద్రబాబు సాకారం**

మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ, రాయలసీమను రత్నాలసీమగా మార్చాలన్న టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) సంకల్పాన్ని గుర్తు చేశారు. 1985లో హార్టికల్చర్ హబ్గా రాయలసీమను మార్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయని, తెలుగు గంగా, హంద్రీనీవా, గాలేరు నగరి పథకాలకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేసి కుప్పంకు నీటిని అందించారని, త్వరలో కృష్ణా జలాలను భైరవాని తిప్ప ప్రాజెక్టుకు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

చంద్రబాబు దూరదృష్టితో నదుల అనుసంధానం ద్వారా గోదావరి నీటిని ప్రకాశం బ్యారేజ్కు, కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి తీసుకొచ్చే వెసులుబాటు కలిగిందని దేవినేని ఉమా వివరించారు. గోదావరి నీటిని రాయలసీమకు అందించాలన్నది చంద్రబాబు లక్ష్యమని పేర్కొన్నారు.

**వైసీపీ పాలనలో గ్రహణం – చంద్రబాబుతో చంద్రోదయం**

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, వైసీపీ పాలనలో భైరవాని తిప్ప ప్రాజెక్టు గ్రహణం ఎదుర్కొందని విమర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో చంద్రోదయం రావడంతో అభివృద్ధి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయని తెలిపారు. మృత నదిగా మారిన వేదవతి హగ్రీ నదికి కొత్త జీవం పోసేందుకు దేవినేని ఉమామహేశ్వర రావు ఆనాడు మంత్రిగా సహకరించారని కొనియాడారు. త్వరలో ఈ ప్రాజెక్టుకు కృష్ణా జలాలు అందుతాయని, రాష్ట్ర రైతుల కోసం చంద్రబాబు బృహత్తర కార్యక్రమాలను అమలు చేయనున్నారని ఆయన వెల్లడించారు.రాయలసీమ రైతులకు సాగునీరు, తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పూర్తయితే, ప్రాంతం హార్టికల్చర్ హబ్గా మారి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

## మంత్రి గొట్టిపాటి, పరిటాల శ్రీరామ్, ఆనందరావు పిలుపు

ధర్మవరం : ఎల్లో సింగం
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభ ద్వారానే సమాధానం చెబుదామని ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి... ధర్మవరం టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డితో పాటు ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కు వెళ్లిందని.. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఓవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఎవరు ఊహించని విధంగా 14 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేశారన్నారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన పథకాలు అమలు చేసి మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఎక్కడ గుంతల రోడ్లు లేకుండా చేశారన్నారు. కానీ ఇలాంటి మంచిని కూడా వైసిపి నాయకులు చెడుగా ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిని మనం సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సూపర్ హిట్ సభను విజయవంతం చేయడం ద్వారా ఒక మెసేజ్ ఇచ్చినట్టు అవుతుందన్నారు. అలాగే అక్కడ మనం పథకాలు ఏ విధంగా అమలు చేస్తున్నామో నాయకులు చెప్పే మాటలను ప్రతి ఒక్కరికి వెళ్లి వివరించే ప్రయత్నం చేయాలని పరిటాల శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు మూడు రోజులు పాటు కష్టపడాలని సూచించారు. మరోవైపు మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ సందర్భంగా వెంకటాపురం వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయడం లేదని.. చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేపే విధంగా సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరొకసారి వైసీపీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా వారు చేసే దుష్ప్రచారాలకు తెరదించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఇందు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ముందుకు రావాలన్నారు



# విలువలకు నిబద్ధతకు మారు పేరు అశోక్ గజపతిరాజు

## -కిమిడి నాగార్జునా



విజయనగరం,ఎల్లో సింగం

అశోక్ గజపతి రాజు ఆయన గురించి బొత్స సత్యన్నారాయణ చెప్పిన మాటలు బాధించాయి. ఆయనను ఈ రాష్ట్రమే కాదు, దేశం మొత్తం గౌరవిస్తుంది. మోడీ గారు ఆయన్ని గవర్నర్గా నియమించారు.అది ఆయన వ్యక్తిత్వానికి, ఆయన నిజాయితీకి మోడీ ఇచ్చిన అరుదైన గౌరవం.

అలాంటి వ్యక్తిని మీరు మెంటల్ హాస్పిటల్లో పెట్టాలి అంటారా?ఇది పద్ధతా? ఇది సంస్కారమై న మాటేనా? ఇది మీ స్థాయిని చూపించే మాటలు కాదా? రుషికొండ ప్యాలస్ కి 600 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, అది ఈరోజు పనికిరాని భవనంగా పడి ఉంది.దాన్ని ప్రజా శ్రేయస్సు కోసం వాడాలని చెప్పడంలో తప్పేంటి?ు-ఎ బొత్స సత్యన్నారాయణ, మీరు గత 5 ఏళ్ల లో జరిగిన అవినీతి గురించి మాట్లాడండి. ప్రజా సొమ్ము దుర్వినియోగం గురించి మాట్లాడండి. 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆలోచించండి. అశోక్ గజపతిరాజు గారిది ఉన్నతమైన వ్యక్తిత్వం. ఆయన వ్యక్తిత్వంను తక్కువ చేయాలని ప్రయత్నిస్తే అది ఆయనకి కాదు..మీకే సమస్య గా మారుతుంది గుర్తు పెట్టుకోండి.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి, ఎల్లో సింగం



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 8 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# పరిటాల స్వగ్రామం వెంకటాపురంలో మంత్రులు, ఎమ్మెల్యేల సందడి

- **పరిటాల ఘాట్ వద్ద నివాళలర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు**
- **మహాలయ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, టిడిపి నేతలు**
- **పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ తో ఆత్మీయ కలయిక**
- **సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంపై సమీక్ష**

వెంకటాపురం ఎల్లో సింగం

రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి రాష్ట్ర నాయకులు రాకతో పరిటాల స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపించింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కోసం జిల్లాకు వచ్చిన మంత్రులు.. ఆదివారం వెంకటాపురంలో పర్యటించారు. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్,రవాణా శాఖా మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, ఉగ్ర నరసింహ రెడ్డి, ఆనంద్ రావు, రాష్ట్ర మారీ టైం బోర్డు ఛైర్మెన్ దామాచర్ల సత్యతో పలువురు రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ ఆహ్వానం మేరకు వెంకటాపురం వచ్చారు. ముందుగా వారు పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పరిశీలించారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్ తో కలసి మహాలయ పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10 న జరగనున్న "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి సమీక్షించడంతో పాటు జిల్లా రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించుకున్నారు. పరిటాల రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ఆయన చేసిన రాజకీయం రాష్ట్రంలో ఎంతో మందికి ధైర్యాన్ని ఇచ్చిందని సీనియర్ నాయకులు అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు రావడంతో వెంకటాపురంలో సందడి నెలకొంది. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి నాయకులు తరలివచ్చి మంత్రులు ఎమ్మెల్యేలను కలిశారు.





# గంగమ్మ తల్లి ఆశిశ్శులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..**

**- గంగమ్మ ఆలయానికి అనుకుని ఉన్న స్థలాన్ని కొనుగోలు..**

తిరుపతి,వెల్లో సింగం



తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయంలోని వినాయకుని గుడిని ఆనుకుని ఉన్న.. ముప్పయి ఒకటిన్నర అంకనాల ప్రైవేట్ స్థలాన్ని యాభై లక్షలకు కొనుగోలు చేశారు. ఇందుకు సంబంధించిన అగ్రిమెంట్ ను గంగమ్మ తల్లి వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఈఓ జయకుమార్ లు ఉంచి పూజలు నిర్వహించారు. మొత్తం యాభై లక్షలకు గాను 25 లక్షల రూపాయలను అడ్వాన్స్ గా ఇచ్చారు. అడ్వాన్స్ మొత్తాన్ని రాయలసీమ విద్యాసంస్థల అధినేత లావణ్య ఆనంద్ రెడ్డి, కవిత, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు తలా ఐదు లక్షల వంతున అందించారు. మిగిలిన 25లక్షలను ఇచ్చేందుకు దాతలు ముందుకు వచ్చారని త్వరలోనే నగదు మొత్తం చెల్లిస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలియజేశారు. ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.

ఈ స్థలం కొనుగోలులో కీలకంగా వ్యవహరించిన ఈఓ జయకుమార్ ను అభినందిస్తున్నామన్నారు. అలాగే మరో ముప్పయి అంకనాల స్థలాన్ని ఆలయానికి ఇచ్చి సహకరించాలని స్థల యజమాన్యాన్ని వారు కోరారు. గంగమ్మ తల్లి ఆశిశ్శులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక టిటిడి నిధులు మూడు కోట్ల తొంభై లక్షల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు రెడ్డి, రాజా రెడ్డి, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మబ్బుదేవ నారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, భరణీ ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ స్థలాన్ని కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.ఈ స్థలం కొనుగోలులో కీలకంగా వ్యవహరించిన ఈఓ జయకుమార్ ను అభినందిస్తున్నామన్నారు. అలాగే మరో ముప్పయి అంకనాల స్థలాన్ని ఆలయానికి ఇచ్చి సహకరించాలని స్థల యజమాన్యాన్ని వారు కోరారు. గంగమ్మ తల్లి ఆశిశ్శులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక టిటిడి నిధులు మూడు కోట్ల తొంభై లక్షల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు రెడ్డి, రాజా రెడ్డి, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మబ్బుదేవ నారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, భరణీ యాదవ్, దొడ్డారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, సుమన్ బాబు, మునస్వామి, మహేష్ యాదవ్, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, పి మురళీ, శిరీష, వెంకటేష్, మురళీ, కోదండ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జానకి రామ్ రెడ్డి, ఉదయ్, బుజ్జిబాబు, రుద్ర కిషోర్, ఆది, కుమార్, సుధాకర్, శేషాద్రి, జిన్నా బాషా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో చంద్రగ్రహణం సందర్భంగా శ్రీవారి ఆలయ ద్వారాలు మూసివేత

**సెప్టెంబర్ 8వ తేదీ ఉదయం 3 గంటల తర్వాత భక్తులకు దర్శనం**

తిరుమల ఎల్లో సింగం



చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ద్వారాలను టీటీడీ మూసి వేసింది.సాంప్రదాయ బద్ధంగా మూసివేసినట్లు టిటిడి ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు చెప్పారు. రాత్రి 9.50 గంటల నుండి సోమవారం తెల్లవారుజామున 1.31 గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు మీడియాతో మాట్లాడుతూ, చంద్రగ్రహణం కారణంగా ఆలయ ద్వారాలు సంప్రదాయబద్ధంగా మూసివేసి, సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా శుద్ధి తదితర కార్యక్రమాలు పూర్తి చేసిన ఉదయం 3 గంటలకు మళ్లీ శ్రీవారి ఆలయ ద్వారాలు తెరిచి భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు.అదనపు ఈఓ సి హెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్మెంట్లో వేచి ఉన్న భక్తులందరికీ నిర్దేశిత సమయానికి అనుగుణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం ఏర్పాట్లు దర్శనం కల్పించడం జరిగింది అని తెలిపారు.చంద్రగ్రహణం కారణంగా అన్నప్రసాదం కాంప్లెక్స్, వకుళమాత, పిఏసి%-%2, వైకుంఠం వంటశాలలు మూసి వేసినట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నప్రసాద విభాగం భక్తుల కొరకు 50 వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేసిందన్నారు. అన్నప్రసాద వితరణ సోమవారం ఉదయం 8 గంటల నుండి పునఃప్రారంభమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమల ఆలయ అర్చకులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, అన్నప్రసాదండిప్యూటీ ఈఓ రాజేంద్ర, విజిఓ సురేంద్ర, ఇతరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన

## శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి





గిద్దలూరు ఎల్లో సింగం

పట్టణంలోని  విఠా సుబ్బరత్నం కళ్యాణ మండపం నందు మండల స్థాయిలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా గౌరవ గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డిగారు పాల్గొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులను సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మ ఇచ్చిన తల్లిదండ్రులకు ఋణపడి ఉన్నాము. ఆ జన్మసార్ధకతకు  దారి చూపిన గురువులకు మరింత ఋణపడి ఉన్నాము అని తెలియజేశారు, అలాగే తెలుగుదేశం ప్రభుత్వం మెగా డిఎస్సీ ద్వారా 16450 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుందని,  రాష్ట్రం నందు పని చేస్తున్న ఉపాధ్యాయులలో దాదాపు 75% ఉపాధ్యాయులను తెలుగుదేశం ప్రభుత్వం భర్తీ చేసిందని తెలియజేశారు. విద్య పట్ల మరియు విద్యా అభివృద్ధి పట్ల మన ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని తెలిపినారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ద్వారా సన్నబియ్యంతో విద్యార్ధులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం అని, సర్వే పల్లి రాధాక్రిష్ణవిద్యార్థి మిత్ర ద్వారా ఉచిత యూనిఫాం, బూట్లు, పాఠ్యపుస్తకాలు అందిస్తున్నాం అని తెలిపినారు. తదుపరి మండల విద్యాశాఖ తరుపున గౌరవ శాసనసభ్యులు  శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డిగారిని  దుశ్శాలవ, గజమాల, మెమోంటో తో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ బైలడుగు బాలయ్యగారు, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య గారు, మున్సిపల్ కమీషనర్ రమణ బాబు గారు, మండల విద్యాశాఖాధికారులు నాగభూషణ్ రెడ్డిగారు, అశ్వనీకుమార్ గారు, విశ్రాంత ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి గారు, బిజెపి నాయకులు పిడతల రమేష్ రెడ్డి గారు, వివిధ పాఠశాల ఉన్నత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ నాయకులు టి.కె.యస్ ప్రసాద్ గారు, వివిధ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు పాల్గొనడం జరిగినది.





























# రెండవ విడత యూరియాకు సమయం ఉంది

- **రైతులు ఆందోళన చెందవద్దు**
- **అదునుకి ఎరువులు అందిస్తాం**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్**

విజయనగరం, ఎల్లో సింగం

జిల్లాలో ఎరువులకు కొరత లేదని, అవసరమైన ప్రాంతాలకు సమయానికి సరఫరా చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఆదివారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో 30 మంది రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. కాగా 25మంది మంది రైతులు రెండవ విడత ఎరువులు అందడంలేదని ప్రస్తావించగా, కలెక్టర్ స్పందిస్తూ, రెండవ విడత యూరియా వేయడానికి ఇంకా సమయం ఉందని, శాస్త్రవేత్తల సూచన మేరకు పంట వేసిన 35%-%40 రోజుల తరువాత మాత్రమే రెండవ విడత ఎరువులు వేయాలని సూచించారు. ఆ సమయానికి యూరియా అందజేస్తామని, రైతులు ముందుగానే కొనేందుకు రావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎకరాకు మూడు దఫాలుగా 25 కేజీల చొప్పున మాత్రమే యూరియా వాడాలని రైతులకు సూచించారు. రెండవ విడత యూరియా సరఫరాకు ఇంకా సమయం ఉన్నందున మరో 10 రోజుల్లో రెండవ విడత ఎరువులు సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. కొన్ని మండలాల్లో ముందుగా 30 శాతం నాట్లు పడిన రైతులకు, నిర్ణీత సమయంలోనే రెండవ విడత ఎరువులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

**రైతుల సమస్యలపై కలెక్టర్ స్పందన:**

గరవిడి మండలం వెదుల్లవలస రైతుతో మాట్లాడుతూ, 12 మెట్రిక్ టన్నుల ఎరువు పంపించామని తెలిపారు. వంగర మండలం యు వి ఆర్ పేట రైతుతో మాట్లాడుతూ 20 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, సోమవారం ఎంఏఓ ను పంపిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రైవేటుగా అధిక రేట్లకు ఎరువులు అమ్ముతున్నారని వచ్చిన ఫిర్యాదులపై:

విజిలెన్స్, పోలీస్ అధికారులతో ముమ్మర తనిఖీలు జరిపించి, అధిక ధరలను అరికడతామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 411 తనిఖీలు నిర్వహించి, ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 40 లక్షలు రూపాయల విలువ గల



172 మెట్రిక్ టన్ల వివిధ రకాల ఎరువులను సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జామి మండలం జామి గ్రామ రైతు పొటాషియం కావాలని అడగ్గా, పొటాషియం సిద్ధంగా ఉందని ఎంత కావాలన్నా ఇస్తామని కలెక్టర్ తెలిపారు.గంట్యాడ మండలం రామవరం రైతు మ్యూటేషన్ పెండింగ్ అంశంపై స్పందిస్తూ వెంటనే గంట్యాడ తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్య కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ వీటి రామారావు, మార్కెడ్ డిఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం, ఎల్లో సింగం

సెప్టెంబర్ 8వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని, కావున ప్రజలు ఈ విషయాన్ని



గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు

హైదరాబాద్ : ఎల్లో సింగ్ న్యూస్ .



22-09-2025 నుండి,ది:02-10-2025 వరకు 11 రోజులు అంగరంగ వైభవముగా “మన ప్రజా బంధు , కూటమి నాయకులు శ్రీ వికుర్తి వెంకట శ్రీనివాసరావు (శ్రీనన్న) గారి చేతుల మీదగా సుమారు 70 మంది ఋత్వికులు(బ్రాహ్మణుల) చేత హైదరాబాదు లోని వారి స్వగృహము నందు “శ్రీ సహస్ర చండీ సహిత మహా రుద్ర యాగము”నిర్వహించడం జరుగుతుంది. నిన్నటి రోజు అనగా ది:06-09-2025 న యాగశాల నిర్మాణానికి “పందిరిరాట” వేసే కార్యక్రమం, యాగ్నిక బ్రహ్మ పన్నాల సాయి శర్మ గారి ఆధ్వర్యంలో జరిగింది.

# వేపాడ మండలం కేజీ పూడిలో పిడుగు పడి 30మేకలు మృతి

శృంగవరపుకోట, వేపాడ ఎల్లో సింగం



వేపాడ మండలం కొండగంగపూడి లో ఆదివారం సాయంత్రం వర్షంతో పాటు ఒక్కసారే పిడుగు పడగా వర్షానికి మేకలన్ని ఒక్క చెట్టు దగ్గరికి చేరడంతో పిడుగుపాటుకు గిరిజన రైతులు నంది రమేష్ , గలారి పదసాహెబ్, సార ఎర్రయ్యమ్మ సార బుచ్చమ్మ గలారి కేకులు రైతులకు చెందిన వారు ఐదు లక్షలు విలువజేసే జీవాలు కొండపైనే మరణించడంతో శేఖర్ వర్షంతో చీకట్లో గిరిజనులందరూ వెతుకులాటలో ఉన్నారు రైతులుకి చెందిన 30 మేకలు పిడుగు పడి మృత్యువాత వెంటనే గిరిజన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా. జగన్ విన్నపం

# ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించిన వారిపై

## క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

శ్రీలక్ష్మీ జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి ని కబ్జా చేసి.రెవెన్యూ యం త్రాంగం ఏర్పాటు చేసినటువం టి ప్రభుత్వ హెచ్చరిక బోర్డుల ను తొలగించిన వారిపై క్రిమిన ల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీ ఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమ ణ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక తారకరామ కాలనీ వద్ద శ్రీలక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ఉన్నటువంటి ప్రభు త్వ భూమిని సీపీఐ బృందంతో పరిశీలించారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ శ్రీలక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూము ల్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూ మి విషయంలో రెవెన్యూ యం త్రాంగం స్పందించకపోతే ప్రత్య క్షంగా సీపీఐ పార్టీ పేదలతో ఎర్రజెండాలు చేపట్టి నిరుపేదల కు ఇల్లు స్థలాల కోసం భూ పో రాటం చేస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో సీపీఐ



జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్. సీపీఐ పట్టణ సహాయ కార్యద ర్శి కొలుసు వెంకట సత్యనారా యణ, సీపీఐ పట్టణ నాయకు లు వెంపల బాబ్జి పాల్గొన్నారు.



విజయవాడ నగరాల కళ్యాణ మండపంలో నగరాల కార్పొరేషన్ చైర్మన్ గా మరిపెల్లి తిరుమలేష్ గారిని అభినందిస్తూ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నగరాల ఐక్యవేదిక కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నీ శెట్టి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్, నగర యూత్ అధ్యక్షుడు కుట్టి, జిల్లా కార్యదర్శి దుర్గారావు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూపేష్ నాయకులు రాము, సూర్యనారాయణ రామారావు మహిళలు లిలా, సరోజ ఆయుష ఈశ్వరి శృతి జ్యోతి రమ్య కవిత అనేకమంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం మన బిసి సంక్షేమ సంఘం యూత్ భార్గవి కుమార్తె మంగళ స్థానం సందర్భంగా బిసి సంక్షేమ సంఘం మహిళా నేతలతో కలిసి పాల్గొన్నారు

# నేడు టీడీపీ సమీక్షా సమావేశం

సీతంపేట సెప్టెంబర్ 7(ఎల్లో సింగం)

సీతంపేట మండలకేంద్రంలో స్థానిక సామాజిక భవనం లో సోమవారం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యకర్తలు సమీక్షా సమావేశం జరగనున్నట్లు పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి తెలిపారు. ఈ సమీక్షా సమావేశానికి అరకు పార్లమెంటు అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మరియు నియోజకవర్గ పరిశీలకులు నివ్వాల సూర్యనారాయణ ఆద్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.



# కలెక్టర్ బాబు..మా ఊరి చెరువును కాపాడండి బాబు ?

- ◆ చెరువును రక్షించాలని కోరిన నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి ప్రజలు
- ◆ కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి
- ◆ తంగుడిబిల్లి ప్రజలకు సంఘీభావం తెలియజేసిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి
- ◆ చెరువు లేకపోతే నీటి కష్టాలు తప్పవన్న గ్రామస్తులు

విజయనగరం, నెల్లిమర్ల ఎల్లో సింగం

జిల్లా కలెక్టర్ గారు... మా ఊరు చెరువును కాపాడండి బాబు అంటూ... విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి గ్రామస్తులు కోరారు. ఆదివారం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, గౌరవ అధ్యక్షులు శ్రీ భారతానంద స్వామీజీ, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర ప్రసాద్ గ్రామస్తుల పిలుపుమేరకు ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలోని చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారంటూ ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి నీటి ఆధారమైన సర్వే నెంబరు 72 – 1 లోని 2 ఎకరాలు 40 సెంట్లు చెరువును కొంతమంది కబ్జాదారులు కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . తంగుడిబిల్లి గ్రామానికి బావుల్లో, బోర్లు లో నీళ్లు ఉండాలంటే గ్రామానికి ఆనుకుని ఉన్న చెరువులో నీళ్లు ఉంటేనే ఉంటున్నాయన్నారు. చెరువు ఏ కారణం చేతనైన ఎండిపోతే బావుల్లోను, బోర్లు లో చుక్క నీరు కూడా ఉండటం లేదన్నారు. అటువంటిది చెరువును పూర్తిగా కప్పేసి కబ్జాకు పాల్పడితే గ్రామ ఉనికే ప్రమాదంలో పడుతుందని తంగుడిబిల్లి గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందారు. కబ్జాదారులకు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారన్నారు. చెరువులను రక్షించాల్సిన అధికారులు కబ్జాకు సహకరిస్తుండడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర చర్యలు పరిరక్షణ సమితి ప్రతినిధులు గ్రామంలోని చెరువును పరిశీలించారు. నీటి వనరులను కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు సహకరించడం తీవ్ర నేరం అన్నారు. తక్షణమే కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. నీటి వనరులు కబ్జాకు గురవుతున్న తరుణంలో తమ గ్రామ చెరువును తామే కాపాడుకునేందుకు ముందుకు వచ్చిన తంగుడువెల్లి గ్రామస్తులను అభినందించారు. గ్రామస్తుల ఆవేదనను పరిగణంలోకి తీసుకుని ఆ చెరువును ప్రభుత్వమే నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థ అధ్యక్షులు మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు, గౌరవ అధ్యక్షులు శ్రీ భారతానంద స్వామీజీ , రాష్ట్ర అధ్యక్షులు జాగరపు ఈశ్వర్ ప్రసాద్ డిమాండ్ చేశారు. తంగుడిబిల్లి ప్రజల ముందుచూపు, చెరువును కాపాడుకోవాలన్న బాధ్యత ఉత్తరాంధ్రలోని ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. తద్వారా ఉత్తరాంధ్రలోని ప్రతి నీటి



వనరును అంగుళంతో సహా కాపాడుకోవడం జరుగుతుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి గ్రామంలో కబ్జాకు గురవుతున్న చెరువును రక్షించి, దాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.

# స్వతంత్ర ఫలాలు మాకు అందించాలి అని

## జాతీయ జెండాలతో జిందాల్ నిర్వాసితులు నిరసన

- ● గ్రామసభల పేరుతో ST, SC నిర్వాసిత రైతులను మోసగించడం తగదు
- ● ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆవేదన

శృంగవరపుకోట, ఎల్లో సింగం

79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో భూములు కోల్పోయిన దళిత గిరిజన జిందాల్ నిర్వాసిత రైతులకు అందడం లేదని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేశారు ఆదివారం బుడ్డవరలో జాతీయ జెండాలతో చల్లా జగన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ పోరాటంలో ఉన్న జిందాల్ నిర్వాసితులను “ మీరు దరఖాస్తులు ఇవ్వండి మీ సమస్య వెంటనే పరిష్కరిస్తామని ప్రకటించిన కలెక్టర్ తీరా దరఖాస్తు ఇచ్చిన మరుసటిరోజే రెవిన్యూ సిబ్బంది రాతపూర్వకంగా ఇచ్చిన ఆ దరఖాస్తులను అర్థాలే మార్చేసారని జగన్ అన్నారు జిందాల్ లో భూములు కోల్పోయిన దళిత గిరిజనులకు




స్వతంత్ర ఫలాలతో పాటు, భారతదేశంలో ఉన్న చట్టాలు కూడా అమలు చేయడం జగన్ అన్నారు 18 ఏళ్లయినా భూమి తీసుకుని కంపెనీ కట్టని జిందాపై ఎటువంటి చర్య తీసుకోకపోగా , బ్రతుకుతెరువులేని నిర్వాసితుకు 2013 చట్టం అమలు చేయడం లేదు, 1994 పంచాయతీ రాజ్ చట్టం అమలు చేయడం లేదు అని అన్నారు జిందాల్ భూ సేకరణలో ఎటువంటి చట్టాలు అమలు చేయకుండా తీసుకున్న భూమిని వెంటనే భూముల కోల్పోయిన పేదలకు అప్పగించాలని కోరారు కంపెనీ కడతానని, ఆ కంపెనీలో భూమి కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తానని, భూమి విలువకు సరి సమానమైన షేర్లు ఇస్తానని మోసగించిన జిందాల్ పై చర్యలు తీసుకోరు సరి కదా వారికి 78 రోజులుగా ప్రభుత్వమే పోలీసు రక్షణ ఇచ్చి గౌరవిస్తుంది అంటే ఈ స్వతంత్ర ఫలాలు పేదలకు దళిత గిరిజనులకు లేనట్టేనని, భారతదేశ చట్టాలు కూడా వీరికి అమలు కావడం లేదని వాపోయారు ఎప్పటికైనా భూ నిర్వాసితులకు వారి భూమి వారి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు

# మరో వారం పాటు డయల్ యువర్ కలెక్టర్

- సాయంత్రం 04.00 నుంచి 05.00 గంటల మధ్య
- యూరియా సమస్యలపై 9441957315 కు ఫోన్ చేయవచ్చు
- జిల్లా కలెక్టర్ డా. బి ఆర్ అంబేద్కర్

విజయనగరం,ఎల్లో సింగం



ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో, ముఖ్యంగా ఎరువుల సరఫరాపై రైతుల సమస్యలను మరింతగా తెలుసుకోవడానికి, వారి సూచనలు మరియు సలహాలను స్వీకరించడానికి, ఈ కార్యక్రమాన్ని మరో వారం పాటు కొనసాగించాలనే నిర్ణయం కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తీసుకున్నారు.సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజూ సాయంత్రం 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు 9441957315 నంబరుకు రైతులు ఫోన్ చేసి యూరియా సరఫరాలో సమస్యలు, అభిప్రాయాలను తెలియజేయవచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బ్రహ్మ కుమారీస్ బొబ్బిలి సేవా కేంద్రంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ గో సేవా సమితి స్టేట్ హెడ్ రామోజీ రైతులతో మా ట్లాడుతూ మన భారత దేశం లో దేశి గోవు యొక్క ప్రాధాన్య త ప్రకృతి వ్యవసాయం యొ క్క మహత్యాన్ని తెలియజేశా రు. బ్రహ్మ కుమారీస్ బొబ్బిలి ఇన్ ఛార్జ్ బీకే రాజేశ్వరి మాట్లా డుతూ సేంద్రియ మరియు యోగిక వ్యవసాయం అనగా ధ్యాన ప్రయోగ ప్రక్రియ ద్వారా పంటలో ఎలాంటి అద్భుత ఫలితాలు పొందగలరు అని తెలియజేశారు.ఈ ప్రకృతి వ్యవసాయంలో రాజయోగం యొక్క ముఖ్య పాత్ర గురించి తెలియజేసి ప్రకృతి పతి పర మాత్మను తోడుగా నీడగా ఉం చుకొని శారీరిక మానసిక ఆరో గ్యాన్ని ఎలా కాపాడుకోవాలో మెడిటేషన్ ద్వారా అనుభూతి చేయించారు.ఈ కార్యక్రమంలో పక్కి,పెదపెంకి,భీమవరం గ్రా మాల నుండి రైతులు పాల్గొ న్నారుసేంద్రియ మరియు యోగిక వ్యవసాయం అనగా ధ్యాన ప్రయోగ ప్రక్రియ ద్వారా పంటలో ఎలాంటి అద్భుత ఫలితాలు పొందగలరు అని తెలియజేశారు.ఈ ప్రకృతి వ్యవసాయంలో రాజయోగం యొక్క ముఖ్య పాత్ర గురించి తెలియజేసి ప్రకృతి పతి పర మాత్మను తోడుగా నీడగా ఉం చుకొని శారీరిక మానసిక ఆరో గ్యాన్ని ఎలా కాపాడుకోవాలో మెడిటేషన్ ద్వారా అనుభూతి చేయించారు.ఈ కార్యక్రమంలో పక్కి,పెదపెంకి,భీమవరం గ్రా మాల నుండి రైతులు పాల్గొ న్నారు..ఇంకా ఈ కార్యక్రమంలో పిరమిడ్ యోగా శిక్షకులు చంద్రమౌళి మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# పి ఈ ఎస్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం

కుప్పం, సెప్టెంబర్ 27/(ఏల్లో సింగం)

కుప్పం మండలం గుడ్లనాయనపల్లి పంచాయతీలో సర్పంచ్ ఝాన్సీరాణి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో. పి ఈ ఎస్ హాస్పిటల్ వారి సహకారంతో గుడ్లనాయనపల్లి హెల్మెట్రీస్కూల్ నందు ఉచిత చెవి ముక్కు గొంతు కన్ను బోన్స్ మరియు జనరల్ డాక్టర్ల చేత ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో భాగంగా సుమారు 100 మందికి పైగా ఈ సదవకాశాన్ని ఉపయోగించుకున్నారు వారిలో 16 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడ్లనాయన పల్లి సర్పంచ్ ఝాన్సీ రాణి గిరిప్రసాద్ మాట్లాడుతూ వృద్ధాప్యం, పౌష్టిక ఆహారలోపం మరియు అధిక సమయం మొబైల్ వాడటం వల్ల కంటి చూపు లోపించిన వారికి అదేవిధంగా వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యం చేయించాలనే సదుద్దేశంతో ఉచిత క్యాంపు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఈ రోజు కూడా పి ఈ ఎస్ వారి సహకారంతో శిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు చేసి తగు సూచనలు మరియు మందులు అందించారు. ఈ రోజు వైద్య శిబిరానికి వచ్చిన వారికీ గుడ్లనాయనపల్లి సర్పంచ్ ఝాన్సీరాణి గిరిప్రసాద్ భోజనాలు అందించారు. కుప్పం ప్రాంత ప్రజల మంచిని కోరుతూ వైద్య సేవలు అందించాలానే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కుప్పం ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోని ఆరోగ్యకుప్పంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు .




ఈ కార్యక్రమంలో గుడ్లనాయనపల్లి సర్పంచ్ ఝాన్సీరాణి గిరి ప్రసాద్ సీనియర్ జనసేన నేత డాక్టర్ సుభాష్ రాజా మరియు గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు మరియు వైద్య సిబంది పాల్గొన్నారు .

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in